www.jananinadam.com

Follow:

జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక



శుక్రవారం 16-10-2026

సంపుటి : 2 సంచిక : 159

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 06

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

ఇంటర్నెట్ నిలిపివేత..!

సుప్రీంకోర్టుకు కేంద్ర హోం సెక్రటరీ బేషరతు క్షమాపణ
కోర్టు ధిక్కరణ కేసులో అఫిడవిట్ దాఖలు
రైసీనా హెల్ప్ పరిధిలో 24 పాటు సెల్యులర్ సేవలు నిలిపివేసినట్టు వెల్లడి
సీతమే రాజీనామా కోరుతూ తలపెట్టిన ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం
ఆందోళనలకు అనుమతి నిరాకరించినట్టు తెలిపిన ఢిల్లీ పోలీస్ కమిషనర్

2వ పేజీలో...

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల సందర్భంగా ఇంటర్నెట్ సేవల నిలిపివేతకు సంబంధించి దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ వ్యవహారంపై కేంద్ర హో శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సుప్రీంకోర్టుకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ బాకేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అక్టోబర్ 10న ఢిల్లీలో భారీ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ పరిరక్షణ కోసం అధికారులు కట్టుదిట్టమైన భద్రతా 1 భద్రతా చర్యలు చేపట్టాలి.ఇందులో భాగంగా అక్టోబర్



సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్
యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్ సస్పెన్షన్
విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్కో ఉత్తర్వులు
విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ
విద్యుత్ కోతలపై సీఎం రేవంత్రెడ్డి తీవ్ర అసంతృప్తి
ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక



హైదరాబాద్ అక్టోబరు 15: తెలంగాణాలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను

భారత రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు..

గన్నవరం: అక్టోబర్ 15: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం 2.45 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్తో పాటు పలువురు ప్రముఖులు రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.రాష్ట్రపతి రెండు రోజుల పాటు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యటన ముగించుకుని న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమైన రాష్ట్రపతికి విజయవాడ అంతర్జాతీయ



దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేసిన ఎంపీ రఘునందన్ రావు

రామాయంపేట 15: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మెహర్ సాయి ఫంక్షన్ హాలులో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్వీవై మరియు ఏడీఐపి పథకాల కింద అలీంకో నంత్ద్వారా రామాయంపేట నిజాంపేట నార్సింగి చేగుంట చిన్నశంకరంపేట మండలాలకు సీనియర్ సిటిజన్లు అర్హులైన దివ్యాంగులను గుర్తించి ఉచిత సహాయక పరికరాలను ప్రత్యేక శిబిరం నిర్వహించి మెదక్ ఎంపీ



మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా ట్రై సైకిళ్ళు,వినికిడి పరికరాలు,బ్యాటరీ సైకిళ్ళు,విల్ చేర్లు మొత్తం 296 మందికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ హేమ భార్గవి మెదక్ జిల్లా దివ్యాంగుల



సీఎంవోలో 15 శాతం కమీషన్ దండా: రేవంత్ సర్కార్పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
ప్రాజెక్టుల్లో సీఎంవో 15 శాతం లో కమీషన్ డిమాండ్ చేస్తోందని విమర్శ
ఓనిర్మాణ సంస్థ ఎండీ రాసిన లేఖను విడుదల చేసిన కేటీఆర్
ప్రజా సంక్షేమాన్ని వదిలి కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారని ఫైర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టులో ముఖ్య మంత్రి కార్యాలయం (సీఎంవో) ఏకంగా 15 శాతం కమీషన్ డిమాండ్

2వ పేజీలో...

కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం..
రేవంత్ పై హరీశ్ రావు ఫైర్!

బొగ్గు నిల్వలు, న మీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ
ఎల్ని హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
అధికారులపై నెపం నెడుతున్నారని సీఎం తీరుపై విమర్శ
నిషేధిత భూముల వ్యవహారాన్ని ప్రస్తావించిన హరీశ్ రావు
ప్రజలు, అధికారులు సీఎం పదవికి ముప్పుగా మారొచ్చని హెచ్చరిక



తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడు తున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడ గొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్ను హెచ్చరించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులపైకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించారు. ఎల్సినోను కొవిడ్ లాంటి విపత్తుతో సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. వీటన్నింటికంటే మీ పాలనే పెద్ద విపత్తు అని ఎందుకు గుర్తించడం లేదంటూ ప్రశ్నించారు. అధికారుల ఉద్యోగాలు తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి
: మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ 15: హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మూడు జిల్లాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్.హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు, అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు సహాయక పరికరాలు అందించేందుకు చేపట్టాల్సిన



సింగరేణి పైవేటీకరణపై మంత్రి కీలక ప్రకటన..

శ్రీధర్ బాబు ఏమన్నారంటే?
సింగరేణిని పైవేటీకరించబోమని శ్రీధర్ బాబు స్పష్టీకరణ
పైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి
గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు
సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ
ఆధారాలు లేని విమర్శలను పట్టించుకోవద్దని కార్మికులకు సూచన



సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్లపాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపిందారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బ తీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడ లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేని విమర్శలను ప్రజలు, కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణిని కాపాడిందని, ఇప్పుడు కూడా సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

సీఈసీని రక్షించేందుకే ఇదంతా

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ న్ను రక్షించేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపణ
ఎన్నికల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని అభిజిత్ దీప్కే విమర్శ
ప్రభుత్వానిది 'ఒకే దేశం, ఒకే పార్టీ' నినాదమని విమర్శలు
నటుడు ప్రకాశ్ రాజ్, ఇతర నేతలతో కలిసి దీప్కే మీడియా సమావేశం



2వ పేజీలో...

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) నేత అభిజిత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ను రక్షించేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వ

స్వాతి గ్రాండ్ రెస్టారెంట్ హోటల్ ను ప్రారంభించిన

ఎమ్మెల్యే సాంబశివరావు, మేయర్ గణేష్

పాల్వంచ,15: పట్టణంలో నూతనంగా 'స్వాతి గ్రాండ్ రెస్టారెంట్' అత్యంత వైభవంగా ప్రారంభమైంది. స్వాతి గ్రాండ్ రెస్టారెంట్ ను స్థానిక ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ , బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, సిపిఐ నాయకులు సాబీర్ పాష రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పట్టణంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ?కార్పొరేటర్ బత్తుల మధుచంద్, ముక్తేవి ఫౌండేషన్ చైర్మన్ ముక్తే గిరీష్, రేగళ్ల శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. అతిథులకు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం, పట్టణంలోని ప్రముఖులందరినీ నిర్వాహకులు రంగారావు, శాలువాలతో సత్కరించారు.?ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని, రుచికరమైన నాణ్యమైన వంటకాలు ప్రజలకు అందిస్తున్నారని అందులో 'స్వాతి గ్రాండ్ రెస్టారెంట్' ముందంజలో ఉంటుందని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఇక్కడ లభించే చికెన్ బిర్యానీ, మండి రుచులు ప్రజలను అలరిస్తాయని తెలిపారు. రెస్టారెంట్ యజమానికి హోటల్



వ్యాపారంలో 30 సంవత్సరాల అనుభవం ఉండటం ఈ రెస్టారెంట్ విజయానికి ఒక ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు.?పట్టణ ప్రజలందరికీ రుచికరమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాబీర్ పాష, కార్పొరేటర్ లు సిరిపురం లలిత, సుగుణ, రాంబాబు, నరేష్, సింధు తపస్వి, నామ కీర్తి, అన్నపూర్ణ, పట్టణంలోని నాయకులు కనగాల బాలకృష్ణ, ఎర్రంశెట్టి ముత్తయ్య, నాయుడు, అచ్చ కోటిలింగం, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ నిలిపివేత..!

మొదటిపేజీ తరువాయి...

9వ తేదీ రాత్రి 10 గంటల నుంచి అక్టోబర్ 10 రాత్రి 10 గంటల వరకు, అంటే 24 గంటల పాటు రైసీనా హిల్స్ పరిసరాల్లోని 4 కిలోమీటర్ల వ్యాసార్ధంలో సెల్యులర్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. అయితే, వై-ఫై, బ్రాడ్బ్యాండ్ వంటి సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించలేదని హోం సెక్రటరీ తన అఫిడవిట్లో లో స్పష్టం చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా ఢిల్లీ పోలీసులు చేసిన అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. కాగా, నిరసనల సందర్భంగా మెట్రో, రైళు సహా ఇతర అత్యవసర సేవలను పూర్తిగా నిలిపివేయవద్దని సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం ఈ ఆదేశాలను ఉల్లంఘించడమేనంటూ కోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, కేంద్ర హోం కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సహా ఇతర ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులోనే హోం సెక్రటరీ తాజాగా క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ సమర్పించారు. మరోవైపు ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ సైతం తన అఫిడవిట్ను కోర్టుకు సమర్పించారు. జులై 20న జరిగిన నిరసనల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం, నిరసనకారులను నియంత్రించడం కష్టతరంగా మారడం, సామాన్య ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడం వంటి కారణాలతో అక్టోబర్ 10న తలపెట్టిన ఆందోళనలకు అనుమతి నిరాకరించినట్లు ఆయన తెలిపారు. ఈ అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం సుప్రీంకోర్టు తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనుంది.

సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి...

సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

మొదటిపేజీ తరువాయి...

ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్కో సీఎండీ ఎస్.హరీశ్చైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.

భారత రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికిన

రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు..

మొదటిపేజీ తరువాయి...

విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ తో పాటు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, 4(ఏ), గర్ల్స్ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రవీణ్ యాదవ్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు భారత రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు

ఐక్యత మన బలం సేవ మన లక్ష్యం

గ్రామాభివృద్ధి మన ధ్యేయం

నంగునూరు 15:సిద్దిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో నంగునూరు గ్రామానికి చెందిన ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. మనమందరం ఐక్యతతో ముందుకు సాగుతూ, విద్యాభివృద్ధి, సామాజిక సేవ, గ్రామాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి కృషి చేయాలనే లక్ష్యంతో నంగునూరు ఉద్యోగుల సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.సంస్థ ప్రధాన లక్ష్యాలు:ఉద్యోగుల మధ్య ఐక్యత, స్నేహభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించడం. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా సహాయం అందించడం.గ్రామంలో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం.అవసరమైన కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం.రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం.గ్రామాభివృద్ధి, యువత నైపుణ్యాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేయడం.ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గం:అధ్యక్షుడు కోల కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు పిట్టల రాజయ్య, ప్రధాన కార్యదర్శి డా. దేవులపల్లి పరశురాములు, కోశాధికారి జిడిపల్లి సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ముద్దబోయిన బాలమణి, కార్యవర్గ సభ్యులు:అనుమాసు నరోత్తం రెడ్డి, కల్లూరి నర్సింహులు, డి. రజితగౌరవ అధ్యక్షుడుమంగు రాధాకిషన్ రావు, గౌరవ సలహాదారులుదాసరి రామలింగం, సూధిరెడ్డి మల్లారెడ్డి, ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులుఆధిరాల సాయినాథ్ శర్మ, వి. భూపారెడ్డి, ఎం. పరమేశ్వర్ రెడ్డి, కె. బాలమల్లు, వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, సుద్దాల రంజిత్ కుమార్, సమావేశంలో సంస్థ కార్యవర్గ పదవీకాలాన్ని రెండు సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగింది.మనందరి బాధ్యత.ఈ సంస్థ కేవలం ఉద్యోగుల వేదికగా మాత్రమే కాకుండా, మన గ్రామ అభివృద్ధికి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు, సామాజిక సేవకు ఒక బలమైన వేదికగా నిలవాలి. ప్రతి సభ్యుడు తన వంతు సహకారాన్ని అందిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి.మన గ్రామానికి చెందిన ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు అందరూ ఐక్యతతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ సంస్థ ఆశయాలను నెరవేర్చాలి.

సీఎంవోలో 15 శాతం కమీషన్ దండా:

రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి...

చేస్తోందని, ఇది అవినీతి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం సొంత ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తో ందని ధ్వజమెత్తారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఆర్వీఎం రన్నట్షక్షన్స్ సంస్థ ఎండీ 2026 అక్టోబర్ 13న రాసినట్లు చెబుతున్న ఒక లేఖను కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. హైదరా ఆయన బాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్ఎసీఎల్) రేడియల్ రోడ్-2 టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. సుశీ ఇన్ఫ్రా వంటి అర్హత కలిగిన సంస్థలను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా ప్రకటించి, ప్రభుత్వ పెద్దలకు అనుకూలమైన సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ముడుపులు చెల్లించిన తర్వాతే బిల్లులు విడుదల చేస్తున్నారని, ఈ కమీషన్ల దండా వల్లే అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కేవలం వ్యక్తిగత లాభం, దోపిడీపైనే దృష్టి సారించిందని మండిపడ్డారు.

సీఈసీని రక్షించేందుకే ఇదంతా

మొదటిపేజీ తరువాయి...

వనరులను వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. సీఈసీ రాజీనా మాను డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలు, నిరసనకారులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని గురువారం ఆరోపిం చారు. ఢిల్లీలో నటుడు ప్రకాశ్ రాజ్, మరో నేత నేహా బోరాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభిజిత్ దీప్కే మాట్లాడారు. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశు తోష్ రంకాను అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. "ఒక్క జ్ఞానేశ్ కుమార్ను కాపాడటం కోసం ఢిల్లీ యువత వీధుల్లో పోరాడుతుంటే వారిని ఈడ్చుకెళుతున్నారు. సొంత పౌరుల మీదనే ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. సీఈసీని రక్షించడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు"అని దీప్కే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ ఎన్నికల కమిషన్ తీరును, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దీప్కే తీవ్రంగా తప్పుబట్టారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 2 శాతమేనని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి సహాయం చేస్తున్నారని ప్రజలు ఎందుకు అనుమానించకూడదని ప్రశ్నించారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించిందని దీప్కే సంచలన ఆరోపణ చేశారు. ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించబడిన కొందరు వ్యక్తులను తాను కలిశానని ఆయన తెలిపారు. మోదీ ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని ఉపయోగించి జ్ఞానేశ్ కుమార్ను కాపాడుతోందని విమర్శించారు. 'ఒకే దేశం, ఒకే పార్టీ' అజెండా ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అనేది కేవలం ఒక నినాదం మాత్రమేనని, దాని వెనుక ఉన్న అసలు అజెండా 'ఒకే దేశం, ఒకే పార్టీ' అని దీప్కే విమర్శించారు. దమ్ముంటే దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించాలని ఆయన ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. అంతర్జాతీయ సమాజం ఏమనుకుంటుందోనని ప్రధాని భయపడు తున్నారా? అని ప్రశ్నించారు. సీజేపీ నేతల అరెస్ట్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జంతర్ మంతర్ వద్ద సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, అజింక్యా షిండే నిరసన చేపట్టారు. పోలీస్ బారికేడ్లను దాటి నినాదాలు చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై కేసు నమోదు చేసి, దాస్, రంకాలను జ్యుడీషియల్ కస్టడీకి పంపి తీహార్ జైలుకు తరలించారు. అజింక్యా షిండేను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు సీజేపీ లీగల్ టీం హెడ్ రత్నా సింగ్ తెలిపారు. తమ నేతల అరెస్టులను, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని సీజేపీ స్పష్టం చేసింది.

ఎన్నికల నియమావళిపై సబ్ కలెక్టర్ మనీషా సమీక్ష

ఆళ్లగడ్డ 15: ఆళ్లగడ్డ ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నంద్యాల జిల్లా సబ్ కలెక్టర్ మనీషా ఎన్నికల నియమావళి అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వార్డులు, సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ బూత్ల వివరాలను సమీక్షించి, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, సీఐలు రాము, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

వేసవి తాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట15: జిల్లాలో ఎల్నినో ప్రభావం కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గి, నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జల వనరులు, పశుసంవర్ధక శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ నెలలోనే పలు ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతున్నట్లు క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందుతోందని తెలిపారు. గతంలో అనేక సంవత్సరాలుగా నీటిని అందించిన బోర్లు సైతం ప్రస్తుతం ఎండిపోతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. వేసవి నాటికి నీటి సమస్య మరింత తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.వేసవిలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి సామర్థ్యం, నీటి సరఫరా పరిస్థితులు, సమస్యాత్మక గ్రామాలు, తండాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన నిధుల అంచనాలను రూపొందించి, వాటి సమీకరణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలపై శాఖల మధ్య సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

భూగర్భ జలాల మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్ల రీఛార్జ్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మంజూరైన పనులను వేగవంతం చేయడంతో పాటు, లక్ష్యాలకు అనుగుణంగా పనుల పురోగతి సాధించాలని ఆదేశించారు. బోర్ల రీఛార్జ్ నిర్మాణాలకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నీటి వనరుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నీటి నిల్వలు, భూగర్భ జలమట్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.తాగునీటి సరఫరా, సాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటి వనరులు, సాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ఆదివాసీల హక్కుల జోలికొస్తే సహించేది లేదు

తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్
సిర్పూర్ (యు) ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముట్టడి..
సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల పనులు అడ్డుకుంటే ఏజెన్సీ వ్యాప్తంగా ఉద్యమం





మడపచి భీంరావ్, జైనూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్ రావ్, లింగాపూర్ మండల అధ్యక్షుడు పెందుర్ ప్రకాష్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు జంగు, సిర్పూర్ (యు) మండల అధ్యక్షుడు కొమురం భీం రావు, ఆయా మండలాల సర్పంచులు, పటేల్లు, గ్రామ పెద్దలు, మహిళలు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

జననినాదం,సిర్పూర్(యు), అక్టోబర్15: ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీల హక్కులను కాలరాస్తూ, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు అటవీ అధికారులు అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జాతీయ అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్ హెచ్చరించారు. ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షించడంతోపాటు గ్రామాల్లో నిలిచిపోయిన సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే కొనసాగించేందుకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు.
ఆదివాసీల హక్కులకు భంగం కలిగిస్తున్న అటవీ శాఖ వైఖరిని నిరసిస్తూ గురువారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ముట్టడించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, జాతీయ అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అటవీ శాఖ అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అంతకుముందు మండల కేంద్రంలో కొమురం భీం, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాల వద్ద నుంచి సంప్రదాయ డోల్ వాయిద్యాలు, నినాదాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి చేరుకున్న ఆదివాసీలు కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

పీసా,ఐదోషెడ్యూల్ హక్కులను గౌరవించాలి...

ఈ సందర్భంగా కోట్నాక విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులు, ఆచారాలు, సంస్కృతి, జీవన విధానానికి రాజ్యాంగం రక్షణ కల్పించిందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించాల్సిన అధికారులు చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పేసా చట్టం–1996 ప్రకారం గ్రామసభలకు ఉన్న అధికారాలను గౌరవించాలని, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజల హక్కులకు భంగం కలిగించే చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఉద్యమం తప్పదు....

గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, తాగునీటి నదుపాయాలు, పాఠశాలలు వంటి మౌలిక వసతుల కల్పనకు అటవీ శాఖ అధికారులు అడ్డంకులు సృష్టించడం వల్ల ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్ఓహేప్ఆర్–2006లోని నిబంధనల ప్రకారం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి కల్పించిన అవకాశాలను సంబంధిత అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. గ్రామసభల ఆమోదం, చట్టబద్ధమైన విధానాలను అనుసరించి చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని స్పష్టం చేశారు.పేద ఆదివాసీ కుటుంబాలకు ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించడంతోపాటు గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి సహకరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అభివృద్ధి పనులను నిలిపివేయడం ద్వారా గిరిజన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే తుడుందెబ్బ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఆదివాసీలను భూముల నుంచి తొలగిస్తే చట్టపరమైన చర్యలు...

అటవీ హక్కుల గుర్తింపు చట్టంలోని సెక్షన్ 4(5)ను ప్రస్తావిస్తూ, అటవీ హక్కుల గుర్తింపు ప్రక్రియ పూర్తికాకముందు చట్టంలో పేర్కొన్న రక్షణలకు విరుద్ధంగా ఆదివాసీలను వారి భూముల నుంచి తొలగించరాదని నాయకులు పేర్కొన్నారు. ఆదివాసీల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం, పంటలను ధ్వంసం చేయడం, ప్రజలను వేధించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం సహా వర్తించే చట్టాల కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామన్నారు.

అటవీ ఉత్పత్తులపై ఆదివాసీల హక్కులను కాపాడాలి...

తునికాకు, ఇప్పపువ్వు, తేనె, వెదురు తదితర అటవీ ఉత్పత్తుల సేకరణ, వినియోగం, రవాణాకు సంబంధించి ఆదివాసీలకు చట్టబద్ధంగా కల్పించిన హక్కులను గౌరవించాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన హక్కులకు విరుద్ధంగా అటవీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడం, ప్రజలపై కేసులు నమోదు చేయడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు.

రేంజ్ అధికారికి వినతిపత్రం...

అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకుని ఆదివాసీ గ్రామాల్లో నిలిచిపోయిన సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆటంకాలు తొలగించాలని, రాజ్యాంగం, పేసా, ఐదో షెడ్యూల్, అటవీ హక్కుల గుర్తింపు చట్టం కల్పించిన హక్కులను గౌరవించాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ముఖ్య సలహాదారు కనక ప్రభాకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడవి మధురాజ్, ఉపాధ్యక్షుడు ఆత్రం అర్జున్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు





తక్కువ పెట్టుబడి.. అధిక దిగుబడి

వాతావరణానికి అనుగుణంగా పంటల సాగు
వరి విస్తీర్ణం 25 శాతం తగ్గించాం
కలెక్టర్ కె. హరిత



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్15: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేస్తూ, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత రైతులకు సూచించారు. నీటి లభ్యత, వర్షపాతం, నేల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంచుకోవాలని తెలిపారు. జిల్లాలో పంటల సాగు విధానాల్లో మార్పులు తీసుకొస్తూ వరి సాగు విస్తీర్ణాన్ని 25 శాతం మేర తగ్గించగలిగామని పేర్కొన్నారు. గురువారం ఆసిఫాబాద్‌లోని ప్రేమల గార్డెన్స్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళాను ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబుతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాళ్లను సందర్శించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు, యాంత్రీకరణ పరికరాలు, ఆధునిక సాగు పద్ధతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు నూతన వ్యవసాయ విధానాలు, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక పనిముట్లు, ప్రభుత్వ రాయితీ పథకాలపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాలు దోహదపడతాయని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకుని తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులను దృష్టిలో పెట్టుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలన్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, అవసరానికి మించి నీరు వాడకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంచుకోవడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతోపాటు వ్యవసాయంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని, చీడపీడల నివారణకు సకాలంలో చర్యలు చేపట్టాలని సూచించారు.యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు విధానాలను మార్చుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ విత్తనాలు, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆధునిక యంత్రాలను వినియోగించడం వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతోపాటు సాగు పనులను సకాలంలో పూర్తి చేయవచ్చన్నారు.

నీటి నిల్వలు తగ్గుతున్నాయ్!

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. తక్కువ వర్షపాతం కారణంగా రానున్న రెండు, మూడు నెలల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు, ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు తగ్గాయని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి పంటలు ఎంచుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని చెప్పారు. శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పెంచుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





పేదల సొంతింటి కల సాకారం

జననినాదం,ఆసిఫాబాద్ 15: పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని 11వ వార్డు కౌన్సిలర్ రాపర్తి కార్తీక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సందీప్‌నగర్‌కు చెందిన లబ్ధిదారు కిరూముల మమతకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి వసతి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఇంటి మంజూరు పత్రాలు అందుకోవడంతో మమత సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్పీ రమ, రాధా, దీపిక, కాలనీవాసులు పాల్గొన్నారు

సిర్పూర్(యు) లో పెర్సాపెన్‌కు మహాపూజ



జననినాదం సిర్పూర్(యు) 15: దసరా సందర్భంగా మండల కేంద్రంలోని సిర్పూర్ కార్ ఆత్రం పెర్సాపెన్‌కు ఆత్రం వంశీయులు మహాపూజ నిర్వహించారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయ పాటలు ఆలపించారు. పూర్వీకుల ఆచారాలను కాపాడుతూ, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడమే లక్ష్యమని వంశీయులు తెలిపారు.

జీజీహెచ్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

సంప్రదాయ దుస్తుల్లో సందడి చేసిన మహిళా సిబ్బంది

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్15: కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకల్లో మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో అలరించారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించడంతో సందడి నెలకొంది. ఇలాంటి వేడుకలు సిబ్బందిలో ఐక్యత, సంతోషాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు



అందించేందుకు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.జీజీహెచ్ చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సింగ్ ఆఫీసర్లు పద్మ, సఫియా, ఎసుకరునా, కుసుమ కుమారి, ఎస్తేర్ రాణితో పాటు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కిసాన్ మేళాతో రైతులకు భరోసా

తిర్యాణి యువతకు డ్రోన్లపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి
మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్

జననినాదం,తిర్యాణి,అక్టోబర్ 15: ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో అందుబాటులోకి తీసుకురావాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళా రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తిర్యాణి పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్‌తో కలిసి మేళాకు హాజరైన ఆయన వివిధ వ్యవసాయ స్టాళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ పరికరాలు, సాగు పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వివరాలు తెలుసుకున్నారు. ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవడంతోపాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు.డ్రోన్ల శిక్షణతో ఉపాధి అవకాశాలువ్యవసాయంలో డ్రోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో తిర్యాణి మండల యువతకు డ్రోన్ల నిర్వహణ, వ్యవసాయ అవసరాలకు వాటి వినియోగంపై ప్రత్యేక శిక్షణ అందించాలని వ్యవసాయ అధికారులను



కోరారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతోపాటు రైతులకు ఆధునిక సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులు, నూతన వ్యవసాయ పరికరాలపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాల వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. తిర్యాణి మండల రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.

హెచ్ఐవీ నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

జిల్లాలో 736 మందికి హెచ్ఐవీ..
బాధితులకు చికిత్స అందిస్తున్నాం
కలెక్టర్ కె.హరిత

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్15: హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. వ్యాధిపై అవగాహన పెంచుకోవడంతోపాటు నివారణ చర్యల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్ఐవీ అవగాహన బైక్ ర్యాలీని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 736 మంది హెచ్ఐవీ బారినపడగా, వారందరికీ రింగ్స్ ఆసుపత్రి ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా సురక్షిత స్థితిలో ఉందని పేర్కొన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర భయాలు పెట్టుకోవద్దని



సూచించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు, చికిత్సలు పొందాలని తెలిపారు.హెచ్ఐవీకి సంబంధించిన లక్షణాలు ఉన్నవారు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు. ఎయిడ్స్ హెల్ప్‌లైన్ నంబర్ 1097 ద్వారా మరింత సమాచారం పొందవచ్చని సూచించారు. హెచ్ఐవీ లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ చేస్తే తమ జీవిత భాగస్వామికి కూడా వ్యాధి సోకే ప్రమాదం ఉందని, అందువల్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ సభ్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఆచార సంప్రదాయాలకు ప్రతీక పోచమ్మ తల్లి పూజలు

దసరా సందర్భంగా కన్నెపల్లి శివారులో ప్రత్యేక పూజలు

జననినాదం,లింగాపూర్ 15: ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పోచమ్మ తల్లి మోతి గూడ అవ్వల్ పెన్ పూజలను మార్లవాయి గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు బయలుదేరారు. లింగాపూర్ మండలం జామ్‌ల్‌ధర గ్రామపంచాయతీ పరిధిలోని కన్నెపల్లి గ్రామ శివారులో కొలువైన కొంగు బంగారం పోచమ్మ తల్లికి ఏటా దసరా నందర్భంగా నంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా నవధాన్యాలతో మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పిస్తారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, నవధాన్యాలు పుష్కలంగా లభించాలని ప్రత్యేక పూజలు చేస్తారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆదివాసీలు



తమ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మోతి గూడ రాజా కనక సోనేరావ్, కటోడా మరు, దేవారి జంగు, హన్మంత్‌రావ్, మాధవరావ్, మార్లవాయి సర్పంచి కనక ప్రతిభ వెంకటేష్, తుకారాంతో పాటు గ్రామస్థులు, వివిధ సగాల పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంకా ఎన్నాళ్ళు ఈ బీసీల గోసాలు బీసీ నాయకుడు గుమ్ముల శ్రీనివాస్



జననినాదం,మంచిర్యాలప్రతినిధి అక్టోబర్15: కేంద్ర ప్రభుత్వం జనగణన లో ఓబీసీ కులానికి ఒక యూనిట్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన మంచిర్యాల పట్టణం సీసీసి కార్నర్ లో కేంద్ర ప్రభుత్వం జనగణన లో ఓబీసీ కులానికి ఒక యూనిట్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం 1931లో బీసీ కుల గణన చేపడితే దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న బీసీ కుల గణన చేపట్టకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షంగా భావిస్తున్నాం బీసీ కులగనను చేపట్టాలని దేశంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో మా ఉద్యమానికి తలోగ్గిన 10

జననినాదం,మంచిర్యాలప్రతినిధి అక్టోబర్ 15:

రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాయి ప్రధాని మోడీ పార్లమెంటులో మేము కులగనున చేపడతామని చెప్పిన మోడీ ఇప్పుడు మాట తప్పడం బాధాకరం అన్నారు. జనగణన లో ఓబీసీ కాలం పెట్టకపోవడం అంటే బీసీలను మోసం చేయడమే అవుతుంది. బీసీ కుల గణన చేపడితే చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ ముందుకు వస్తుందని అలాగే ప్రస్తుతం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల. రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని. కేంద్రపాలకులు భావిస్తున్నారు బీసీలకు ఇవ్వాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా. ఎన్ని ఏండ్లు దాటవేస్తారని ప్రశ్నిస్తున్నాం మన్నారు. అలాగే ప్రధాన ప్రతిపక్షమైన ఇండియా కూటమి ఓబీసీ కాలంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం. జనగణన లో ఓబీసీ కాల లనుచేర్చి కులానికి ఒక యూనిక్ కోడు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు ఎండగట్టి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబెడతామని హెచ్చరిస్తున్నాం అలాగే జనగణ ఓబీసీ సాధించేవరకు ఉద్యమాలను ఉ దృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, కంచర్ల సదానందం, అశోక వేముల, పెద్దల చంద్రకాంత్, దేవస్థాన నాగరాజ్, ఎండి లతీఫ్, తంగళ్ళపల్లి బాపు వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి

డీఎఫ్ఓ బాలమణికి గిరిజన నాయకుల వినతి

జననినాదం,సిర్పూర్(యు), అక్టోబర్15: జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గిరిజన నాయకులు డీఎఫ్ఓ బాలమణిని కోరారు. రాయి సెంటర్ జిల్లా గీతేదార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కుడ్మేత యశ్వంత్‌రావు ఆధ్వర్యంలో నాయకులు డీఎఫ్ఓను కలిసి పలు సమస్యలను వివరించారు. అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాలని కోరారు. సిర్పూర్(యు) నుంచి వుల్లారా వరకు రహదారి నమస్యను పరిష్కరించాలని, దేమాలా, సుంగాపూర్ దేవస్థానాలకు వెళ్లే రహదారుల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అటవీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అర్హులకు అనుమతులు మంజూరు



చేయాలని, దసరా, దీపావళి, వివాహాది శుభకార్యాలకు అవనరమైన అటవీ ఉత్పత్తుల వినియోగానికి అనుమతించాలని కోరారు. మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని, నిరుపేద గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విన్నవించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్
విజేతలకు బహుమతులు అందజేత

జననినాదం,జైనూర్ 15: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. జైనూర్ మండల కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీల్లో విజేతలకు జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ అశోక్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువతలో ఐక్యత, స్నేహభావం, పోటీతత్వం అలవడతాయని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని



పిలుపునిచ్చారు. యువతలో క్రీడానైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. పోటీల్లో దేవుగూడ జట్టు ప్రథమ, రాసిమెట్ట జట్టు ద్వితీయ, శివనూర్ జట్టు తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్సై రవికుమార్, మండల ఆదివాసీ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15: ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీలకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి హమాలీలకు దసరా బోనస్‌తో పాటు రెండు జతల యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ హమాలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పండుగ బోనస్, యూనిఫాంలను అందించడం జరిగిందని, ఎంఎల్ఎస్ పాయింట్లలో విధులు నిర్వహిస్తున్న హమాలీల సేవలను గుర్తిస్తూ ఈ పంపిణీ



కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15: జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులు సిఎంఆర్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వేణుగోపాల్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సిఎంఆర్ డెలివరీ పై అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం డెలివరీలలో వెనుకబడిన మిల్లులు తమ పని తీరును మెరుగుపరుచుకొని, బియ్యం అప్పగింతలను వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని మిల్లులు నిర్దేశిత లక్ష్యాల సాధనలో జాప్యం చేస్తున్నాయని, పెండింగ్ లో




ఉన్న సిఎంఆర్ బియ్యం డెలివరీలను తక్షణమే వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సిఎంఆర్ బియ్యం లక్ష్యాల సాధనలో ఆలస్యం జరగకుండా మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15: భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో భూ భారతి పోర్టల్‌లోని పాస్‌బుక్ డేటా సవరణ సేవపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోర్టల్‌లో పాస్‌బుక్ డేటా సవరణకు సంబంధించిన విధివిధానాలు, దరఖాస్తుల పరిశీలన, పరిష్కార

[redacted] భారతి నంబర్ సరమైన ర్డులను అందిన



ఫిర్యాదులు, దరఖాస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హమైన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి సూపరింటెండెంట్, డి సూపరింటెండెంట్, ఎఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి

జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు
తిర్యాణిలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం



జననినాదం,తిర్యాణి 15: పద్మశాలీలంతా ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. తిర్యాణి మండల కేంద్రంలోని కొమరం కాంప్లెక్స్‌లో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులబాంధవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలీల ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. పద్మశాలీల కులదైవం మార్కండేయ ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చిస్తామని, ఆలయానికి స్థలం కేటాయించేలా కృషి చేయడంతోపాటు నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కులబాంధవులు తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం తిర్యాణి మండల పద్మశాలి సంఘం నూతన కమిటీ సభ్యులను నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుండా శంకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య, మాజీ అధ్యక్షుడు, జిల్లా నాయకుడు హనుమండ్ల శంకర్, జిల్లా నాయకులు కొమరపల్లి లింగయ్య, మారిన వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు అన్నం రాజేష్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మేన రాములు, జంజీరాల సంతోష్, కోశాధికారి గుండా అశోక్‌తోపాటు ఉల్లిపిట్ట గ్రామ అధ్యక్షులు వేముల గోపాల్ గంభీరావుపేట అధ్యక్షులు వాసాల సత్యనారాయణ, తిర్యాణి గ్రామా అధ్యక్షుడు బోగే రవి గాయెంగి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15: మండల తహసిల్దార్ కార్యాలయాలలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తహసిల్దార్, సిబ్బందితో పలు రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్.- 2026 లో భాగంగా దావాలు, అభ్యంతరాల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. కార్యాలయానికి సంబంధించిన పెండింగ్ సర్టిఫికెట్లు, భూ భారతి ద్వారా అందిన దరఖాస్తులు , జి.ఓ.ఎం.ఎస్.నం.59, భూదాన్ భూములకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత కాల పరిమితిలోగా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ధృవీకరణ పత్రాల కోసం నిరీక్షించకుండా పెండింగ్ సర్టిఫికెట్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు.అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, సూపరింటెండెంట్లు, సంబంధిత సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఫైళ్ల పురోగతిపై విభాగాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఫైలును గడువులోగా పరిష్కరించాలని, కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని తెలిపారు. కార్యాలయ ఫైల్స్, రికార్డులను వక్కాగా నిర్వహించాలని, రికార్డుల భద్రత, నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి విభాగం సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

అనధికార నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి
జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని 17, 18 వార్డులను ఆకస్మికంగా సందర్శించి, ఆయా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డులో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, నిర్మాణంలో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. 17వ వార్డులో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి, మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపట్టడం విరుద్ధమని, సదరు నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలను పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అవసరమైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి అనధికార నిర్మాణాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనధికార నిర్మాణానికి ఇంటి నంబరు కేటాయించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయడంలో సంబంధిత దరఖాస్తులు, అనుమతులు, ఇతర మున్సిపల్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపు జరిగినట్లు నిర్ధారణ అయితే అట్టి ఇంటి నంబరు వివరాలను నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ వ్యవస్థ నుంచి తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో అనధికార నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయించడం, వాటికి సంబంధించిన వివరాలను మున్సిపల్ రికార్డులలో నమోదు చేయడం వంటి అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రణాళిక అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు క్రమబద్ధమైన పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు నాణ్యమైన రహదారులు, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని 86, 87, 88, 89 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాలను సందర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా దావా, అభ్యంతరాల విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. బెల్లంపల్లి ఈఆర్ఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో ఉండాలని, అనర్హుల వివరాలు ఉండకూడదని, ఆ దిశగా స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

- తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు పుట్టినిల్లు..
- బతుకునిచ్చే బతుకమ్మ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి.
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకురాళ్ళతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్..



హుజురాబాద్,అక్టోబర్ 15: తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు పుట్టినిల్లు అని,బతుకమ్మ పండుగ అంటే ప్రతి ఆడబిడ్డ సంతోషంగా గడిపి,పూలను ప్రకృతిగా భావించి పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ కార్యాలయాన్ని సర్వాంగ,సుందరంగా ముస్తాబు చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ఇంటికి దీపం మహిళలే కాబట్టి వారి అభ్యన్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని,రానున్న రోజుల్లో వారి సంక్షేమానికి మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని అన్నారు.నియోజవర్గవ్యాప్తంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులతో కార్యాలయం కిటకిటలాడింది.అనంతరం మహిళలతో కలిసి ఆడి,పాడారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,అన్ని మండలాల,పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాల్లు,జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,ప్రజా ప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రకృతి పూలతో కొలిచే బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

- కలెక్టరు హరిత



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్15: ప్రకృతిలో దొరికే రంగురంగుల పూలను పేర్చి దేవతగా కొలిచే బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమని జిల్లా కలెక్టరు కె.హరిత అన్నారు.గురువారం ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో ప్రముఖ విహార కేంద్రమైన కొమురం భీం జలాశయం ఒడ్డున జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలను జిల్లా పోలీసు అధికారి నితికా పంత్, జిల్లా అటవీ శాఖ అధికారి, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, కాగజ్ నగరు శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబులతో కలిసి గౌరమ్మను పూజించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను కొమురం భీం జలాశయం ఒడ్డున నిర్వహించడం ద్వారా ఈ ప్రాంత విశిష్టతను ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. బతుకమ్మ పండుగ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటుతుందని, మహిళల ఐక్యతకు, ప్రకృతి పట్ల ఆరాధనకు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు సాంప్రదాయ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పౌర సంబంధాల అధికారి వై.సంపత్ కుమార్, ఐకెపి సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్15: కొమురం భీం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వాంకిడి మండలం ఇందాని గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనూష, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంజనీదేవి, సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యదర్శి అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, పేదలు, మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని తెలిపారు. మహిళల హక్కులు, బాలల రక్షణ, సామాజిక న్యాయం, ఉచిత న్యాయ సేవలు, పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రజలకు న్యాయ సేవలు చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు.

భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివి

బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం



కరీంనగర్ అక్టోబర్ 15: భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం , మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదని, కోట్ల మంది యువతకు రోల్ మోడల్, నిరుపమాన దేశభక్తుడని కొనియాడారు. దేశ ప్రగతికి యువత శక్తి ఎంతో కీలకమని నమ్మిన కలాం , విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు నింపడానికి తన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు,దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం చేసిన కృషి మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, సమీయుల్లా అహ్మద్, సైద్, ఫయాజ్, అబూ బకర్, అమెర్, రౌఫ్,తదితరులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మెకు

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సంఘీభావం

డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15: నాగర్‌కర్నూల్, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కోరారు. చీనవీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య, ఆరోగ్య సేవల్లో చీనవీ ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. ఏళ్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. అర్హులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వి[redacted]నాలపై ప్ర[redacted]లతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి, వారు తిరిగి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం జేఏసి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, హైమావతి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గౌస్ పాషా, కల్పన, సమన్వయ కర్త ప్రవీణ్, భీముడు రామకృష్ణరెడ్డి, డాక్టర్ రాజు, డాక్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లను అసెంబ్లీలో ప్రస్తావిస్తా

ఎన్ హెచ్ఎం సిబ్బంది ధర్నాకు ఎమ్మెల్యే ధన్ పాల్ మద్దతు....



ఇందూరు15: ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావిస్తానని, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కొనసాగుతున్న ధర్నాకు గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలోని ఇతర రాష్ట్రాల్లో రెగ్యులరైజ్డ్ చేసినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఉద్యోగులంతా న్యాయమైన డిమాండ్లను కోరుతున్నారని వారికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నానన్నారు. ముఖ్యంగా ఇంక్రిమెంట్లతోపాటు బోనస్ కూడా ప్రకటించాలన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మరణించినట్లయితే ఇన్సూరెన్స్ తో కుటుంబంలో ఒకరికి విద్యార్హతను బట్టి ఉద్యోగం కల్పించాలన్నారు. ధర్నాలు ఎన్ హెచ్ ఎం జిల్లా అధ్యక్షులు సందీప్, నారాయణ, అక్షయ్, విశాల తదితరులు పాల్గొన్నారు.

బొమ్మకల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లను

పరిశీలించిన మేయర్ కొలగాని శ్రీనివాస

కరీంనగర్ అక్టోబర్ 15: బొమ్మకల్ సద్దుల బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు చేశామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ?తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండగను పురస్కరించుకుని గురువారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి బొమ్మకల్ లో పర్యటించారు. ఈ ప్రాంత ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ఏడు రోజుల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగనున్న నేపథ్యంలో బొమ్మకల్ ప్రాంతంలోని బతుకమ్మ ఆడే పాయింట్లతో పాటు చెరువు కట్ట ప్రాంతంలో గల నిమజ్జనం పాయింట్లను సందర్శించారు. ఏడు రోజుల సద్దుల బతుకమ్మ వేడుకలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. బతుకమ్మ ఆడే పాయింట్లతో పాటు చెరువు కట్ట నిమజ్జనం ఘాట్ వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్, భారికేడింగ్, చదును, త్రాగు నీటి వసతి తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ..నగరపాలక సంస్థ పరిదిలో పలు ప్రాంత ఆచార వ్యవహారాలకు అనుగుణంగా తొమ్మిది రోజులు, ఏడు రోజులలో జరిగే పవిత్రమైన సద్దుల బతుకమ్మ పండగను నగర ఆడపడుచులు, ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రాంత సంస్కృతి సాంప్రదాయ పండగైన సద్దుల బతుకమ్మ వేడుకలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 2.80 కోట్ల నిధులతో గతం కంటే ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు బొమ్మకల్ ప్రాంతంలో జరిగే ఏడు రోజుల సద్దుల బతుకమ్మ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. బొమ్మకల్ ప్రాంతంలోని బతుకమ్మ పాయింట్లతో పాటు నిమజ్జనం ఘాట్ ల వద్ద చదును కార్యక్రమాలు, మహిళలు



ఆడుకునేలా చక్కటి సౌండ్, లైటింగ్ సిస్టమ్, సులభంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వీలుగా ఘాట్ వద్ద తగినంత వెలుతురు ఉండేలా భారీ విద్యుత్ దీపాలను ఏర్పాటు నిమజ్జనం సమయంలో అవాంనీయ ఘటనలు జరగకుండా బారీకేడింగ్ తో బద్రత ఏర్పాట్లు, నిమజ్జనం ఘాట్ వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక పారిశుధ్యం, వచ్చే వారికి త్రాగు నీటి సౌకర్యం లాంటి తదితర అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహిళలు, ప్రజలకు వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూస్కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం ఘాట్ వద్ద నగరపాలక సంస్థ అధికారులు, కార్మిక సిబ్బందిని కూడ అప్రమత్తం చేశామని తెలిపారు. ఏడు రోజుల సద్దు బతుకమ్మ వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగరపాలక సంస్థ ద్వారా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. ఏడు రోజుల సద్దుల బతుకమ్మ వేడుకలకు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పెట్టి ఆడపడుచులు ఉయ్యాల పాటలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆడి.. ప్రశాంత వాతావరణం లో బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చాలని మేయర్ ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ పరిదిలోని బొమ్మకల్ ప్రజలందరికీ ఏడు రోజుల సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల వెంకటేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కు .స్ జి పి ఏ టీ నాయకుల వినతిపత్రం



కరీంనగర్,అక్టోబర్15: కొత్తపల్లి మండలం. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్. స్ జి పి ఏ టీ నాయకులు శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. రా-ష్ట్రా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఉద్దేశించి ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న మూడో డీఏ వెంటనే విడుదల చేయాలి. పెన్షనర్లకు రావాల్సిన మూడో డీఏను నగదు రూపంలో వెంటనే చెల్లించాలని నాయకులు కోరారు. వెల్ఫేర్ పెన్షనర్ల ప్రక్రియ పూర్తయ్యేలోపు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేసి పెన్షనర్లను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించాల్సిన నూతన డీఏలను కూడా త్వరితగతిన ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్యాష్‌లెస్ వైద్య సేవలు అమలు చేయాలి. పెన్షనర్ల ఖాతాల నుంచి గత కొద్ది నెలలుగా ప్రభుత్వం నగదు మినహాయిస్తున్నప్పటికీ, కార్పొరేట్, ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత క్యాష్‌లెస్ వైద్య సేవలు అందడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల నుంచి నగదు మినహాయింపులు చేస్తున్నప్పుడు, వారికి అందాల్సిన వైద్య సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, అర్హులైన పెన్షనర్లకు క్యాష్‌లెస్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్ జి పి ఏ టీ కరీంనగర్ జిల్లా యూనిట్ అధ్యక్షులు ఎం. బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. మహేందర్ రావు, జిల్లా కార్యదర్శి వి. చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. దామోదర్, కోశాధికారి జి. పద్మారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. రాజమల్లు, లచ్చయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి.

జయశంకర్ భూపాలపల్లి,అక్టోబర్ 15: ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం గోరి కొత్తపల్లి మండలం చెన్నపూర్ గ్రామంలోని 263వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తును పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లు, కొత్త ఓటరు నమోదులు, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను బూత్ స్థాయి అధికారిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని సూచించారు. 16వ తేదీ శుక్రవారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో నమోదు కొరకు ఫారం 6 ద్వారా దరఖాస్తు



చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ ఓటరు కార్డులో పేరు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవడంతో పాటు, అవసరమైన మార్పులు, చేర్పుల కోసం సంబంధిత ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ?ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ హేమ, సర్పంచ్ భిక్షపతి, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి,అక్టోబర్ 15: జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం గోరికొత్తపల్లి మండలం, చెన్నా పూర్ గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో భూముల సర్వే, డ్రై మరియు వెట్ భూముల గుర్తింపు, గ్రామ హద్దులు, చెరువుల సరిహద్దులు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి మండలంలో రీ-సర్వే పనుల నిర్వహణకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రోజువారీ సర్వే లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. డ్రై, వెట్ భూముల సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు.సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఐడీ, లాగిన్ తదితర సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సర్వే



ప్రక్రియలో భాగంగా అవసరమైన ధృవపత్రాలు, నోటీసుల జారీని నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియ పారదర్శకంగా, లోపాలకు తావులేకుండా జరిగేలా అధికారులు, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతు కల్పనతో రీ సర్వే గురించి మాట్లాడారు. రోజుకు ఎన్ని ఎకరాలు సర్వే చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఆర్డిఓ హరిక్రిష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ హేమ, సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంగారావు పల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా కానుకలను అందజేసిన సర్పంచ్

చొప్పదండి,గంగాధర అక్టోబర్ 15: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్ దాసరి శంకరయ్య ధసరా కానుకలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో సహకరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మరింత మెరుగైన సేవలు అందించాలని కోరుతూ వారు విజయదశమి పండుగను కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, ఆహ్లాదకరంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేసి ముందస్తు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి శంకరయ్య ఉప



సర్పంచ్ దేవ బహదూర్ రెడ్డి, కార్యదర్శి మౌనిక,వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

రామగుండం రైల్వే కాలనీలో కన్నుల

పండువగా బతుకమ్మ వేడుకలు

రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

100 మందికి పైగా మహిళలకు చీరల పంపిణీ -- విధి నిర్వహణలో మరణించిన రైల్వే గ్యాంగ్‌మెన్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

గోదావరిఖని15: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని రైల్వే కాలనీలో రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ డివిజన్ నుండి విచ్చేసిన రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ పి. రవీందర్ కి యూనియన్ నాయకులు, రైల్వే కార్మికులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న 100 మందికి పైగా మహిళలకు రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది.అంతేకాకుండా గతంలో విధి నిర్వహణలో ఉండగా దురదృష్టవశాత్తు మరణించిన రైల్వే గ్యాంగ్‌మెన్ కుటుంబానికి అండగా నిలుస్తూ, రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) చెక్కును డివిజనల్ సెక్రటరీ పి. రవీందర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా రైల్వే కార్మికుల సంక్షేమం కోసం, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం రైల్వే మజ్దూర్ యూనియన్ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడం యూనియన్ సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ బతుకమ్మ వేడుకలకు రైల్వే అధికారులు, రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, రైల్వే కార్మికులు, మహిళలు, రైల్వే కాలనీ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు

ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజలకు సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండాలి

ధర్మపురిలో ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభం

ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురిలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి నూతన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్లను మంత్రి అడ్లూరి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూపేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరాన్ని తగ్గించి, ప్రాథమిక వైద్య సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.ధర్మపురిలో నూతన ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. మహిళలు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారించేందుకు ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.పిల్లల ఎదుగుదలకు పార్కులు.. ప్రజల ఆరోగ్యానికి ఓపెన్ జిమ్‌లుపిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు చిల్డ్రన్ పార్కులు దోహదపడతాయని మంత్రి తెలిపారు. పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపేందుకు, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదిగేందుకు పార్కులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రజలు నిత్యం వ్యాయామం చేయడం



ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి పైపులైన్ల ప్రారంభంతో స్థానికంగా నీటి సరఫరా మెరుగువడుతుందని తెలిపారు. సరఫరాలో అంతరాయాలు లేకుండా, పైపులైన్ల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, పారిశుధ్యం, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్ల ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది విధులు నిర్వహించాలని, గ్రామస్థులకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాలను దర్శించుకున్న నగర డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ అక్టోబర్ 15: శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లోని భగత్‌నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగత్‌నగర్‌లోని మహేష్ శక్తి యూత్, జై భవాని యూత్‌తో పాటు కట్టరాంపూర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి రేణుక-శ్రీనివాస్, మండప నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460